ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 01.03.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వ్యవసాయ రంగ అభివృద్ధే లక్ష్యంగా ఈ సంవత్సరం కేంద్ర బడ్జెట్ ను ప్రభుత్వం కేటాయించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. సాంకేతికతను సమర్ధవంతంగా వినియోగించుకోవడం వల్లే ప్రభుత్వం రికార్డు స్థాయిలో పన్ను వసూళ్లు చేయగలిగిందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.
3. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మణిపూర్ లో భద్రత పరిస్థితిపై ఈరోజు డిల్లీలో ఉన్నత స్థాయి సమావేశంలో సమీక్షించారు.
4. తెలంగాణలోని, SLBC సొరంగంలో చిక్కుకుపోయిన 8 మంది ఆచూకీ కోసం సహాయ రక్షణ చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

**PM AGRI WEBNOR:**

వ్యవసాయ రంగ అభివృద్ధే లక్ష్యంగా ఈ సంవత్సరం కేంద్ర బడ్జెట్ ను ప్రభుత్వం కేటాయించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. వ్యవసాయం, గ్రామీణ శ్రేయస్సు కోసం నిర్వహించిన బడ్జెట్ సమర్పణ అనంతరం జరిగిన వెబినార్ లో ప్రధానమంత్రి మాట్లాడుతూ... అభివృద్ధి చెందిన దేశమే లక్ష్యంగా భారత్ ముందుకు వెళ్తోందని అన్నారు. భారత అభివృద్ధిలో వ్యవసాయం ప్రధాన పాత్ర పోషిస్తోందని , అందుకే గ్రామాల సాధికారతకు వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి వుందని మోదీ అన్నారు. కిసాన్ సమ్మాన్ యోజన కింద 11 కోట్ల మంది రైతులకు దాదాపు 4 లక్షల కోట్ల రూపాయల నగదును వారి ఖాతాల్లో నేరుగా జమ చేశామని ప్రధానమంత్రి అన్నారు.

**PM SOUND BYTE**

కేంద్ర బడ్జెట్ లో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన ద్వారా అతి తక్కువ వ్యవసాయ ఉత్పత్తి కలిగిన వంద జిల్లాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని మోదీ తెలిపారు. వ్యవసాయ ఉత్పాదకత రికార్డు స్థాయిలో 265 మిలియన్ టన్నుల నుంచి 335 మిలియన్ టన్నులు పెరిగిందని, ఉద్యానవన ఉత్పత్తుల ఉత్పాధకత కూడా 350 మిలియన్ టన్నులకు పెరిగిందని ఆయన గుర్తు చేశారు. బీజ్ సే బజార్ తక్ ప్రభుత్వ కార్యక్రమం ద్వారా ఇదంతా సాధ్యమైందని ప్రధానమంత్రి అన్నారు. పోషకాహారంపై ప్రజలకు అవగాహన పెరిగిందని , అందుకే ఉద్యానవన , పాడి , మత్స్య ఉత్పత్తులకు డిమాండ్ పెరిగిందని నరేంద్రమోదీ తెలిపారు.

**NSD**

**REV. PM-NXT CONCLAVE**

దేశం గతంలో దిగుమతి చేసుకున్న అనేక వస్తువులను ఇప్పుడు స్థానికంగా ఉత్పత్తి చేయడంతో పాటు ఎగుమతులకు కేంద్రంగా నిలిచామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంకుర పరిశ్రమలకు సాయం చేస్తున్నామని , కోవిడ్ సమయంలో డిజిటల్ టెక్నాలజీ విజయవంతంగా వాడామని ఈరోజు ఢిల్లీ భారత మండపంలో జరిగిన 2025 NXT సదస్సులో గుర్తు చేశారు. 21వ శతాబ్దంలో భారత్ ఆవిర్భవిస్తున్న క్రమాన్ని ప్రపంచం యావత్తు ఆసక్తితో గమనిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మో దీ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు భారత్ ను గురించి పరిచయం చేసుకునేందుకు మన దేశానికి రావాలని భావిస్తున్నారని అన్నారు.

**NSD**

**SITHARAMAN-ACCOUNTS DAY**

సాంకేతికతను సమర్ధవంతంగా వినియోగించుకోవడం వల్లే ప్రభుత్వం రికార్డు స్థాయిలో పన్ను వసూళ్లు చేయగలిగిందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఈరోజు 49వ సివిల్ అకౌంట్స్ దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్ మెంట్ సిస్టమ్

ను ప్రత్యేకంగా అభినందిస్తూ, దీని ద్వారా అత్యంత పారదర్శకతతో ప్రభుత్వం పని చేస్తోందని, డిజిటల్ ఇండియాగా రూపుదిద్దుకుంటోందని అన్నారు. దాదాపు 60 కోట్ల మంది లబ్ధిదారులకు పిఎఫ్ఎంఎస్ ద్వారా సేవలు అందజేస్తున్నామని అన్నారు. కేంద్ర, రాష్ట్రాల పథకాల గురించి ప్రస్తావిస్తూ ఈ పిఎఫ్ఎంఎస్ సిస్టమ్ ద్వారా 1,211 పథకాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని, ఇందులో 1,100 పథకాలను డిజిటల్ విధానంలో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని సీతారామన్ అన్నారు.

**సౌండ్ బైట్ సీతారామన్**

NSD

**S L B C:**

తెలంగాణ, శ్రీశైలం ఎడమ గట్టు కాలువ **SLBC** సొరంగం ప్రమాదంలో సహాయ రక్షణ చర్యలను ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సొరంగంలో చిక్కుకున్న వ్యక్తుల ఆచూకీ రేపటికి తెలిసే అవకాశం ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. టన్నెల్ వద్ద విలేఖరులతో మాట్లాడుతూ మంత్రి... ఘట నా స్థలం సమీపంలో లోపల వ్యక్తులు ఉన్న ఆనవా ళ్లు లభించిన చోట తవ్వకాలు జరుపుతున్నారని ఆయన చెప్పారు . స్కానింగ్ ద్వారా 5 నుంచి 8 మీటర్ల మట్టి కుప్ప కింద నలుగురు వ్యక్తులు చిక్కుకుని ఉన్నట్లు తెలిసిందని చెప్పారు. మిగిలిన నలుగురు కార్మికులు టన్నెల్ బోరింగ్ మెషిన్ కింద చిక్కుకొని ఉన్నారని భావిస్తున్నారు . మొత్తం 12 నిపుణుల బృందాలు సహాయ రక్షణ చర్యల్లో పాల్గొంటున్నారని మంత్రి వెల్లడించారు.

PTC, NKL

**VICE PRESIDENT:**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ రేపు తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఉప రాష్ట్రపతి ఐఐటి హైదరాబాద్ ను సందర్శించి , అధ్యాపకులు, విద్యార్థులతో ముచ్చటిస్తారు. నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో ఉప రాష్ట్రపతి పాల్గొని , రేపు రాత్రికి ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారు. ఉప రాష్ట్రపతి పర్యటనకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

PN

**EVE. HM-MANIPUR MEETING**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా మణిపూర్ లో భద్రత పరిస్థితిపై ఈ రోజు డిల్లీలో ఉన్నత స్థాయి సమావేశంలో సమీక్షించారు. ఆ రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ఈ నెల 8వ తేదీ నుంచి ప్రజలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించేందుకు అనుమతించాలని ఆదేశించారు. రాకపోకలకు అంతరాయం కలిగించే వారిపై కఠిన చర్యలుతీసుకోవాలని అన్నారు. మణిఫూర్ అంతర్జాతీయ సరిహద్దు వద్ద ఇరువైపులా అధికారికంగా గుర్తించిన ప్రవేశ ప్రదేశాలలో కంచెల నిర్మాణం త్వరలో పూర్తి చేయాలని కూడా ఆదేశించారు. ఆ రాష్ట్రాన్ని మద్యం రహితంగా మార్చేందుకు మాదక ద్రవ్యాల నెట్ వర్క్ ను సంపూర్ణంగా నిర్మూలించాలని అమిత్ షా అన్నారు. మణిపూర్ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమర్ భల్లా, ఇంటిలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్ కుమార్ దేక,సీనియర్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. గత నెలలో రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనవిధించిన తరువాత ఈ తరహ్ సమావేశం జరగడం ఇదే తొలిసారి.

NSD

**CHHATTISGARH ENCOUNTER**

చత్తీస్ గఢ్ లోని సుక్మా జిల్లాలో ఈరోజు భద్రతా దళాలతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయస్టులు మరణించారు. కిష్టారాం ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారని నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు డీఆర్ జీ , సీపీఆర్ ఎఫ్ సంయుక్తంగా ఆ

ప్రాంతానికి చేరుకుంది. మావోయిస్టులు ఆ దళాలపై మెరుపుదాడికి విచక్షణ రహితంగా కాల్పులకు దిగారు. బదులుగా భద్రతా దళాలు జరిపిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టుల చనిపాయారు. భద్రతా దళాలు వారి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాయి.

NSD

**KISHAN REDDY:**

కేంద్రం నుంచి ప్రాజెక్టులు, నిధుల గురించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై చేసిన విమర్శలను కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. ఈరోజు హైదరాబాద్ లో విలేఖరులతో మాట్లాడుతూ ఆయన... తనపై చేసిన ఆరోపణలు నిరాధారమైనవి అనీ, కక్షతో కూడుకున్న అసత్య ఆరోపణలని అన్నారు. కేంద్రమైనా, రాష్ట్ర ప్రభుత్వం అయినా అభివృద్ధి ప్రాజెక్టులకు నిధులు తెచ్చుకునేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు ఉన్నాయని మంత్రి చెప్పారు. లక్షా 66 వేల కోట్ల రూపాయల నిధులు కావాలని ముఖ్యమంత్రి కేంద్రానికి లేఖ రాశారని, మెట్రో రైలు, ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టుల ప్రక్రియ జరుగుతోందని చెప్పారు. మెట్రో రెండో విడత ప్రాజెక్ట్ కి ఆమోదం తెలియచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి 10 నెలల సమయం పట్టిందని గుర్తు చేస్తూ కిషన్ రెడ్డి, వెంటనే ఆమోదాలు కావాలని ముఖ్యమంత్రి ఎలా డిమాండ్ చేస్తారని ప్రశ్నించారు.

**(Soundbyte- Kishan Reddy)**

**MSL**
**RAMDAN:**

రంజాన్ మాసం రేపటి నుంచి ప్రారంభం కానున్నట్లు ఇస్లాం పెద్దలు ప్రకటించారు. మన దేశంలో నిన్న ఎక్కడా నెలవంక దర్శనం కాకపోవడంతో రేపటి నుంచి ఉపవాసాలు చేపట్టనున్నారు. కాగా, సౌదీ అరేబియాలో నెలవంక దర్శనం కావడంతో ఈరోజు నుంచే అక్కడ రంజాన్ మాసం ప్రారంభమైంది.

PN

**CHAMPIONS TROPHY**

పురుషుల ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ లో గ్రూప్-బి లో ఈరోజు ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా జట్లు తలపడుతున్నాయి. ఇంగ్లండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. దక్షిణాఫ్రికా బౌలర్ల ధాటికి ఇంగ్లాండ్ జట్టు 38.2 ఓవర్లలో 179 పరుగులకే ఆలౌట్ అయింది. జో రూట్ చేసిన 37 పరుగులే ఆ జట్టులో అత్యధిక వ్యక్తిగత స్కోరు. చివర్లో జోఫ్రా ఆర్చర్ 25 పరుగులు చేయడంతో ఇంగ్లండ్ కు ఆ మాత్రం స్కోరైనా వచ్చింది. 180 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బ్యాటింగ్ చేపట్టిన దక్షిణాఫ్రికా కడపటి వార్తలు అందే సమయానికి 10 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 58 పరుగులు చేసింది. మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్స్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు బెంగళూరు లోని చిన్న స్వామి స్టేడియంలో ఈ రాత్రి 7.30 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది.

NSD

**SHUKLA DP-I 01.03.2024**

**REV. PM- AGRICULTURE WEBINAR**

Prime Minister Narendra Modi has said that this year's Union Budget aims to make the agriculture sector more resilient and prosperous. Addressing a Post-Budget Webinar on Agriculture and Rural Prosperity today, Mr Modi said that India's resolve to move towards the goal of a developed India is very clear. He said, we are working together towards building an India where farmers become prosperous and empowered. He said, considering agriculture as the first engine of development, the government has accorded farmers a place of pride. Mr Modi said, we are moving together towards two major goals which is development of the agriculture sector and prosperity of villages. Mentioning about PM Kisan Samman Nidhi Yojana, the Prime Minister said that under this scheme, farmers have received almost 4 lakh crore rupees so far. He said that this amount has been directly transferred to the accounts of nearly 11 crore farmers.

**(BYTE-PM)**

The Prime Minister said that the government has announced 'PM Dhan Dhaanya Krishi Yojana' in the Union Budget under which focus will be on the development of 100 districts with the lowest agricultural productivity in the

country. He said that today, agricultural production is at record levels. Mr Modi added that in the past 10 years, production has increased from 265 million tonnes to over 330 million tonnes. He said that Horticulture production has exceeded 350 million tonnes. Mr Modi said that this has become possible through the Government's initiatives like the 'Beej Se Bazar Tak' program.

**(BYTE-PM)**

Mr Modi highlighted that today people have become much more aware about nutrition. He added that in view of the increasing demand for horticulture, dairy and fishery products, a lot of investment has been made in these sectors. The Prime Minister also underscored that several programs are being implemented to increase the production of fruits and vegetables along with the formation of Makhana Board has also been announced in Bihar.

**( BYTE-PM)**

Highlighting about the Pradhan Mantri Awas Yojana-Gramin, the Prime Minister said that the government is committed to making the rural economy prosper. He said that under this initiative, crores of poor people are being given houses and the ownership scheme has given 'Record of Rights' to property owners.

**(BYTE-PM)**

Anand/Pallavi/1336

**SHUKLA DP-I 01.03.2024**

**SITHARAMAN-ACCOUNTS DAY**

Union Finance Minister Nirmala Sitharaman has highlighted that the tax collected by the government from the public is much well managed today due to the efficient use of technology. She made these remarks while addressing the gathering at the 49th Civil Accounts Day celebrations in New Delhi today. Lauding Public Financial Management System (PFMS), the Finance Minister emphasised that it continues to support the Digital India initiative of the government to ensure that Government services are made available to citizens electronically. She said PFMS serves 60 crore beneficiaries with transparency. Talking about the central and state schemes, Ms Sitharaman said that this system manages 1 thousand 211 schemes, out of which 1 thousand 100 are under direct benefit transfer.

**BYTE- Sitharaman**

<><>PALLAVI/ANAND/1316

**SANJIO :: MADHVI EP-I 01.03.2025**

**CHHATTISGARH ENCOUNTER**

In Chhattisgarh, two Maoists have been killed in an encounter with security forces in Sukma district today. After receiving intelligence inputs about the presence of Maoists in Kistaram area, a joint team of DRG and CRPF was sent to the area. The Maoists ambushed the security personnel in the forest and started indiscriminate firing. Security forces retaliated the firing. In the exchange of fire, two Maoists killed. Security forces recovered the bodies of killed Maoists. Search operation is still going on in the area.

**VIKALP SHUKLA/MAIL/1604 HRS**

**SHUKLA EP-I 01.03.2025**

**EVE. HM-MANIPUR MEETING**

Union Home Minister Amit Shah today reviewed the security situation in Manipur and directed to ensure free movement of people on all routes in the state from 8th of March. Chairing the high level meeting on the security situation in the presence of Manipur Governor Ajay Kumar Bhalla in New Delhi, Mr Shah directed to take strict action against those creating obstructions on the roads. Mr Shah directed that the fencing work on both sides of the designated entry points along Manipur's international border should be completed at the earliest. He said, to make Manipur drug-free, the entire network involved in the drug trade should be dismantled.During the meeting, Mr Shah said that the Narendra Modi government remains fully committed to restoring lasting peace in Manipur and is providing all necessary assistance in this regard. Home Secretary Govind Mohan, Director of Intelligence Bureau Tapan Kumar Deka and other senior officials were present during the meeting. This is the first such meeting after the imposition of the President's rule in the state last month.

ANAND/PALLAVI/1547 HRS

**SANJIO EP-II 01.03.2025**

**CHAMPIONS TROPHY**

In the ICC Champions Trophy Cricket, England have set a target of 180 runs before South Africa in the final league match of Group B in Karachi. Opting to bat first, England were all out for 179 for 38.2 overs. In reply, South Africa were ......... for......... in .......... overs, when reports last came in.

In the Women’s Premier League Cricket, Delhi Capitals will face Royal Challengers Bengaluru at 7:30 this evening at the M Chinnaswamy Stadium in Bengaluru.

**<><><>Paras/ Net/ CB/ 1755**